TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 30 శనివారం 12 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in




## 5వేల పాఠశాలలను మూసేసిన

# ఘనుడు కేసీఆర్



- లక్షల కోట్లు అప్పులు చేసినా.. టీచర్ల నియామకం చేపట్టలే
- పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు
- అందరికీ సమాన విద్యా అందించాలన్నదే సర్కార్ లక్ష్యం
- కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి, (అక్టోబర్ 11) : తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల

మిగతా 2లో...

## ఫైరింగ్ ప్రాక్టీసులో

# విషాదం

## ఇద్దరు హైదరాబాదీ అగ్ని వీరులు మృతి




నాసిక్ (అక్టోబర్ 11) : మహారాష్ట్రలోని నాసిక్‌లో విషాదం చోటుచేసుకుంది. ఫైరింగ్ ప్రాక్టీసులో ఇండియన్ ఫీల్డ్ గన్ నుంచి షెల్ మిస్‌ఫైర్ కావడంతో ఇద్దరు ఇండియన్ ఆర్మీ అగ్నివీరులు మరణించారు. వీరు శిక్షణ కోసం హైదరాబాద్ నుంచి వచ్చారు. మృతులను విశ్వరాజ్ సింగ్ (20), సైఫట్ షిట్ (21)గా గుర్తించారు. డియోలాలిలోని ఆర్టిలరీ స్కూలులో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిపై కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీకి ఇండియన్ ఆర్మీ ఆదేశించినట్టు ఆర్మీ అధికారులు తెలిపారు. ఫైరింగ్ ప్రాక్టీస్

మిగతా 2లో

## ఆప్ మద్దతు

# ఆ పార్టీకే

## ఎల్జీకి లేఖ సమర్పణ



శ్రీనగర్ (అక్టోబర్ 11) : జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమవుతున్న నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఒమర్ అబ్దుల్లా సారథ్యంలోని ప్రభుత్వానికి తాము మద్దతిస్తున్నట్టు పేర్కొంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి ఆ పార్టీ ఒక లేఖను అందించింది. ఇటీవల వెలువడిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో దోడా నియోజకవర్గం నుంచి 'ఆప్' అభ్యర్థి మెహ్రాజ్ మాలిక్ గెలుపొందారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన బలాన్ని సమకూర్చుతుంది. సొంతంగా 42 సీట్లలో ఎన్‌సీ గెలుపొందగా,

మిగతా 2లో...




## తెలంగాణ అంటే ఎందుకంత

# చిన్న చూపు

- కేంద్రానికి హరీశ్ రావు సూటి ప్రశ్న

హైదరాబాద్ (అక్టోబర్ 11) : తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరోసారి మెండిచేయి చూపిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ట్విటర్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. మ్మొదట్నుంచీ కేంద్రానికి తెలంగాణ అంటే చిన్నచూపే అని హరీశ్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాల వేడుకల నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100 కోట్లు ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం గుండు సున్నా మిగిల్చిందని హరీశ్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 8మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయీ సాధించలేకపోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ధ్వజమెత్తారు.

మిగతా 2లో



## పుట్టపర్తిలోనూ...

# రతన్‌టాటా సేవలు

పుట్టపర్తి (అక్టోబర్ 11) : పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు పుట్టపర్తితో విడదీయరాని బంధం ఉంది. సామాజిక సేవ, దాతృత్వం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రతన్ టాటా.. సత్యసాయి బాబా సూచన మేరకు విద్యావాహిణి ప్రాజెక్టుకు సహకారం అందించారు. సత్యసాయిబాబాతో

2లో

## పేదల పట్ల

# చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

- ప్రతి ఒక్కరికీ నాణ్యామైన విద్య అందించే లక్ష్యం
- పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
- శంకుస్థాపనంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం, (అక్టోబర్ 11) : పేద ప్రజల పట్ల ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేటి

2లో




## కులమతాలకు అతీతంగా

# అందరికీ విద్య




2లో

## నిరాహార దీక్షలో

# జూడాలు

## ఒకరి పరిస్థితి విషమం



కోల్‌కతా (అక్టోబర్ 11) : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో శుక్రవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. జూనియర్ వైద్యులు చేపట్టిన

మిగతా 2లో...

# సంపాదకీయం

## ఈ శతాబ్దంలోనూ సామాజిక విప్లవమా?

ప్రశ్న సులభం! జవాబు కష్టం! అందరం ఇదే అనుకుంటాం! కానీ యుగయుగాల అనుభవాన్ని చూస్తే ప్రశ్నే ప్రగతికి తొలిమెట్టైంది అదే లేకపోతే జవాబుకు అన్వేషణ మొదలవ్వదు. జవాబు అసంపూర్ణమైతే మరో ప్రశ్న తలెత్తుతుంది. ఈ లోకానికి మూలమేమిటి? అన్నది మనిషిని తొలచిన మహాప్రశ్న. దీని జవాబు కోసమే మతాలన్నీ పుట్టాయి. విజ్ఞానాలన్నీ ఉదయించాయి. "ఈ సృష్టికి ఏమర్థం... మానవునికి గమ్యమేది... ఒక సకలాతీత శక్తి ఉన్నట్టా? లేనట్టా? మెదడన్నది మనకున్నది అది సరిగా పనిచేస్తే విశ్వరహఃపేటికా విపాటన జరగకతప్పదు" అన్నది.. మహాప్రశ్నకూ, మనిషి సాధనాశక్తికీ శ్రీశ్రీ అందమైన కవితా రూపం. మహాప్రశ్నకు ఒక మహాభాష్యం! సృష్టి మూలాల్నే కాదు.. దేశాభివృద్ధినీ తెలుసుకోవాలన్నా కొన్ని ప్రశ్నలు తప్పవు. ఈ శతాబ్దంలో భారత్ ఎక్కడుంది? వివిధరంగాల్లో జయాపజయాలు ఎలాంటి పరిస్థితులను సృష్టించాయి? సాధించినది సంతృప్తికరమా? అందరికీ ప్రగతి ఫలాలు న్యాయబద్ధంగా చేరాయా? జవాబులు తేలికకాదు. అర్థం చేసుకోటానికి ఎన్నో చిక్కుముడులు! వీటిని ఎంతోకొంత విప్పి ఎక్కడున్నామో చెప్పటానికి చాలా ప్రయత్నాలైతే జరుగుతున్నాయి. భారత వ్యవహారాల్లో నిపుణులైన ముగ్గురు ఇటీవల అదే చేశారు. జాన్ హారిస్, క్రేగ్ జెఫరీ, ట్రెంట్ బ్రౌన్ రాసిన 'ఇండియా: కంటిన్యుటీ అండ్ ఛేంజ్ ఇన్ ద టొంటిఫస్ట్ సెంచరీ' పుస్తకంలో మన సాఫల్య వైఫల్యాలపై ప్రశ్నలూ వివరణలూ ఉన్నాయి. రచనంతా 14 కీలక ప్రశ్నలకు జవాబులిచ్చే రూపంలో సాగింది. భారత్‌లో సామాజిక విప్లవం సాగుతోందా? అన్నది ఆ పద్నాల్గింటిలో చాలా ఆసక్తికరమైంది. ఎందుకంటే ఆ విప్లవం అందరినీ తాకుతోంది. మన ప్రవర్తనలను ప్రభావితం చేస్తోంది. అది ప్రధానంగా మూడు అంశాల చుట్టూ తిరుగుతోంది. ఆరు అడ్డంకులను ఎదుర్కొంటోంది. వాటిని నిశితంగా చూస్తే దాని స్వభావం కొంతైనా తెలుస్తుంది. ఇంతకీ సామాజిక విప్లవం అంటే ఏమిటి? దానికి ఎన్నో భాష్యాలు! సమాజంలోని ఒక వర్గం స్థానంలో ఇంకో వర్గం ఆధిపత్యంలోకి రావటాన్ని సామాజిక విప్లవంగా మనందరం వినేవుంటాం. ఒకప్పుడు సమాజంలో జమిందార్లు, భూస్వాముల ఆధిపత్యం ఉండేది. అప్పట్లో భూమే ప్రధాన ఉత్పత్తి వనరు. దానిపై హక్కులు ఉండి, ఫలసాయంలో ప్రధాన భాగం దక్కించుకునే భూస్వామ్య ప్రభువులదే ఆధిపత్యం.. అధికారం. ఆ తర్వాత పరిశ్రమలు వచ్చాయి. వీటిపై యాజమాన్యం ఉండి లాభాల్లో ప్రధాన వాటాను పొందే యజమానులకే సమాజంపై అసలు సిసలైన అధికారం. ఇలాంటివే కాకుండా మనుషుల ఆకాంక్షలు, విలువలు, సామాజిక ప్రవర్తనల్లో చోటుచేసుకుంటున్న మార్పులను సైతం మరో విధమైన సామాజిక విప్లవంగా భావించే ధోరణి కూడా ఉంది. 2000 నుంచి భారత్‌లో దానికి సంబంధించిన సూచికలేమిటో పరిశీలిద్దాం. మొదటి అంశంగా విద్యారంగం గురించి చెప్పుకోవాలి. నాణ్యతలో అది వెనుకబడిన మాట నిజం. అయినా ప్రవేశాల్లో పురోగతి గణనీయంగా ఉంటోంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చేరిక పుంజుకుంటోంది. హయ్యర్ సెకండరీ స్కూళ్లకు సంబంధించి అర్హత వయస్సున్న పిల్లల సంఖ్య 60 శాతానికి చేరువలో ఉంది. అక్షరాస్యత 2011 నాటికి 74 శాతానికి చేరింది. విద్యారంగం పురోగతితో పౌరసమాజంతో పాటు రాజకీయాలు, ప్రభుత్వంతో ప్రజలు వ్యవహరించే తీరులో కీలక మార్పులొస్తున్నాయి. పౌరులుగా తమకు లభించాల్సిన హక్కులు, సౌకర్యాలు, స్వేచ్ఛల గురించి చైతన్యం బాగా పెరిగింది. అందుకే వివిధ సమస్యలపై సామాజిక ఉద్య మాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రత్యామ్నాయ ఆలోచనా వేదికలు పుట్టు కొస్తున్నాయి. సమాచార సాంకేతిక పరిజ్ఞానం వీటన్నిటికీ బాగా దోహదం చేసింది. సామాజిక విప్లవంలో రెండో అంశం ఇదే! ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాలు.. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవన్నీ డిజిటల్ కమ్యూనికేషన్ టెక్నాలజీలు. మన ప్రవర్తనలను విపరీతంగా మార్చివేశాయి. 24 ఏళ్ల కిందట మొబైల్ ఫోన్లు వాడే వారి సంఖ్య 20 లక్షలు ఉంటే ఈ ఏడాదికి 115 కోట్లకు చేరుకున్నారు. ఇక నెట్ వాడే వాళ్లు 2000 సంవత్సరంలో 0.5 శాతం ఉంటే ఈ ఏడాదికి వారి సంఖ్య 94 కోట్లు అయింది. అవసరాన్ని బట్టి సమాచారాన్ని సేకరించటం, తమ ఆలోచన లను, ఉద్యమాలను ప్రపంచంతో పంచుకోవటం, సమస్యలపై సంఘీభా వాన్ని సాధించటం, బడా మీడియా సంస్థలను కాదని సొంత ప్రచార దారులు వేసుకోవటం, ఉత్పత్తులను అమ్ముకోటానికి నేరుగా వినియోగదా రులను సంప్రదించటం, సాహిత్య సృష్టిని సులువుగా పాఠకులకు వెల్లడించటం... ఇట్లా చెప్పుకుంటూ పోతే డిజిటల్ మీడియా ఎన్నిటినో సుసాధ్యం చేసింది. 2013 నాటి అరబ్ ప్రజల తిరుగుబాట్ల నుంచి వాల్‌స్ట్రీట్ ఆక్రమణ, బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ప్రదర్శనలు, పౌరసత్వచట్టం సవరణలకు వ్యతిరేకంగా దిల్లీలో జరిగిన ఆందోళనలు, అంతకుముందు అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం.. ఇలా అనేక ఆందోళనల్లో డిజిటల్ మాధ్యమా ల ప్రచారం పాలే ఎక్కువ. ప్రజల వైపు నుంచి చూస్తే డిజిటల్ పరిజ్ఞానం సానుకూలతలుగా వీటిని పరిగణించినా విపరిణామాలు కూడా ఉన్నాయి. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థలు, మతాధిక్య దురభిమానులు కూడా దాన్ని సమర్థంగా వాడుకుని ఆధిపత్యాన్ని నెలకొల్పుకునే ప్రయత్నాలు విపరీతంగా సాగుతున్నాయి. దాన్ని ఎదుర్కొనే ప్రచారం కూడా మరోవైపు ఎంతోకొంత స్థాయిలో సాగుతోంది.

## నిరాహార దీక్షలో జూడాలు.. ఒకరి పరిస్థితి విషమం

నిరవధిక నిరాహార దీక్ష ఇవాళ్టితో ఆరో రోజుకు చేరుకుంది. అయితే ఇందులో పాల్గొన్న వైద్యుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొందరు వైద్యులు అక్టోబర్ 5 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారిలో ఒకరైన అనికేత్ మహతో ఆరోగ్య పరిస్థితి క్రమంగా క్షీణిస్తూ వస్తోంది. దీంతో గురువారం రాత్రి అతడ్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అనికేత్ అక్కడ చికిత్స పొందుతున్నాడు. అతడి ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అతడి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి ఐదుగురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డును ఏర్పాటు చేశామన్నారు.

డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసనలు..

అనికేత్‌తోపాటు నిరాహార దీక్షలో పాల్గొన్న మరో ఆరుగురు వైద్యుల ఆరోగ్యం కూడా క్షీణించినట్లు జూనియర్ వైద్యులు తెలిపారు. వారికి వైద్యం అందించేందుకు దీక్ష జరుగుతున్న ప్రాంతంలో ఐసీయూ, అంబులెన్స్ తదితర వైద్య పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పరిష్కరించేవరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని జూడాలు తేల్చిచెప్పారు. దీక్షలో పాల్గొన్న వారికి ఏమైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. ఉత్తర బెంగాల్‌లో ఉన్న మరో మెడికల్ కాలేజ్ అండ్ ఆసుపత్రిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మరో ఇద్దరు జూనియర్ వైద్యులు కూడా అస్వస్థతకు గురైనట్లు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని వైద్యులు చెబుతున్నారు. "యువ వైద్యులు దేశ భవిష్యత్తు నిర్మాతలు. న్యాయం కోసం నిరాహార దీక్ష చేస్తున్నా దీదీ ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పరిస్థితి చేయి దాటేలోపే మా డిమాండ్లను నెరవేర్చాలి" అని బెంగాల్ ప్రభుత్వానికి డాక్టర్లు తేల్చిచెప్పారు. ఈ ఏడాది ఆగస్టులో ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై ఓ కామాంధుడు హత్యాచారం చేసిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేశారు. సీఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో, 12 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్ష చేసి తమ నిరసనలను కొనసాగిస్తున్నారు.

## 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కెసిఆర్

పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుట్టపర్తిలోనూ... రతన్‌టాటా సేవలు

రతన్‌టాటాకు విడదీయరాని అనుబంధం ఉండేది. సత్యసాయి ఆధ్యాత్మిక బోధనలు, సేవలకు ఆకర్షితుడైన రతన్‌టాటా మొదటిసారి 2009 డిసెంబరు 3న ప్రశాంతి నిలయాన్ని సందర్శించారు. సత్యసాయి ధర్మవనంలో సేవలను స్వయంగా పరిశీలించారు.తాను సైతం సేవా కార్యక్రమాల్లో భాగస్వాముడినవుతానని బాబాను కోరారు. దీంతో సత్యసాయిబాబా.. శ్రీసత్యసాయి విద్యావాహిణి ప్రాజెక్టులో పాలుపంచుకోవాలని బాబా సూచించారు. 2010 నవంబరు 23న సత్యసాయి తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా శ్రీసత్యసాయి విద్యావాహిణి ప్రాజెక్టును ప్రారంభించారు. మొదటి విడతలో 9 లక్షల మందికి విద్య అందించడానికి రతన్‌టాటా ముందుకొచ్చారు. తద్వారా మాతృభూమికి సేవ, బాధ్యతాయుత, ఆధ్యాత్మిక సేవలతో కూడిన విలువల విద్యను అందించి, దృఢసంకల్పం కలిగిన యువతను తయారు చేసేందుకు విద్యావాహిణి ప్రాజెక్టు పనిచేసింది. ప్రాజెక్టులో వేలాదిమంది ఉపాధ్యాయులు చేరి..లక్షలాది మంది విద్యార్థులకు పాఠాలు బోధించారు.అలా రతన్‌టాటా.. సత్యసాయి సేవలకు తనవంతు సహకారం అందించి, భక్తిని చాటుకున్నారు. పుట్టపర్తితో విడదీయరాని బంధం ఏర్పరచుకున్నారు.

## తెలంగాణ అంటే ఎందుకంత చిన్న చూపు

కాంగ్రెస్ ఎంపీలూ నిధుల కేటాయింపుపై మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే లోక్‌సభలో బీఆర్ఎస్ ఉంటే రాష్ట్రానికి అన్యాయం జరిగేది కాదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేశారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఆ సమయంలోనూ తెలంగాణ ఎంపీలు నోరు మెదపలేకపోయారని ఆయన ఆగ్రహించారు. ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ గ్రాంట్ కింద రూ.15,000 కోట్లను ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిందని, కానీ తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేశారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి ఇచ్చారని తమకు బాధలేదని, కానీ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందనేదే తమ ఆవేదన అని చెప్పుకొచ్చారు. నిధుల కేటాయింపులో కేంద్రం మొదట్నుంచీ తెలంగాణకు మొండి చెయ్యే చూపిస్తోందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. తమ రాష్ట్రం పట్ల ఇంత వివక్ష ఎందుకంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలని, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

ఖమ్మం, (అక్టోబర్ 11) : కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.'ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటి లో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలుతీసుకుంటున్నాం.విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందనిభట్టివిక్రమార్కతెలిపారు. పేదవిద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారంచుట్టిందన్నారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు.

## పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్కా వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభుత్వం నిర్మాణం చేయబోతోందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంధోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ఆప్ మద్దతు ఆ పార్టీకే.. ఎల్జీకి లేఖ సమర్పణ

భాగస్వామ్య పార్టీగా ఉన్న కాంగ్రెస్ 6, సీపీఎం ఒక సీటు గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీని ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి దక్కించుకుంది. దీనికి తోడు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ఏడుగురిలో నలుగురు గురువారంనాడు ఎన్‌సీకి మద్దతు ప్రకటించారు. తాజాగా ఆప్ సైతం ఎన్‌సీకి మద్దతు తెలిపింది. నేషనల్ కాన్ఫరెన్స్ లెజిస్లేటివ్ గ్రూప్ నేతగా ఒమర్ అబ్దుల్లా ఎన్నికైనట్టు ఆ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా ఎల్జీని కోరేందుకు ఎన్‌సీ సన్నద్ధమవుతోంది.

## ఫైరింగ్ ప్రాక్టీసులో విషాదం

చేస్తుండగా ఒక షెల్ పేలడంతో ఇద్దరు అగ్నివీరులకు తీవ్రగాయాలయ్యాయని, డియోలాలిలోని ఎంహెచ్ ఆసుపత్రికి తరలించగా, వారిద్దరు మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారని అధికారులు తెలిపారు. హవిల్దార్ అజిత్ కుమార్ ఫిర్యాదు మేరకు ప్రమాదవశాత్తూ మృతి చెందినట్టు డియోలాలి క్యాంప్ పోలీసులు కేసు నమోదు చేసుకుని తదుపరి దర్యాప్తు చేపట్టారు.

రాజస్థాన్‌లో ఇదే తరహాలో..

కాగా, ఇదే తరహా ఘటన అక్టోబర్ 4న రాజస్థాన్‌లోని భరత్ పూర్‌లో కూడా చోటుచేసుకుంది. మాక్ డ్రిల్ జరుగుతుండగా మంటలను ఆర్పే యంత్రం (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్) పేలడంతో అగ్నివీర్ సౌరభ్ పాల్ (24) మృతిచెందాడు. అతనిని ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ జిల్లా భఖరా గ్రామవాసిగా గుర్తించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# నా ఎజెండా స్టేషన్ అభివృద్ధి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- చిల్లర రాజకీయాలకు సోషల్ మీడియాకు దూరంగా ఉంటాను

-గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు.

-15 నుండి 20 తేదీలలో చాగల్ స్టేషన్ ఘనపూర్ శివుని పల్లి గ్రామాలను మునిసిపాలిటీగా ప్రకటిస్తాం

-గ్రామీణ రోడ్ల అభివృద్ధి ధ్యేయంగా స్టేషన్ స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా





**స్టేషన్ ఘనపూర్ : తెలంగాణ ముచ్చట్లు :** గత ప్రభుత్వ పాలనవల్ల విద్యా వ్యవస్థకు భ్రష్టు పట్టిందని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడుతూ స్టేషన్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగల సందర్భంగా నియోజకవర్గ కుటుంబాలలో ఆనందాన్ని నింపాలని అదే విధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోవాలని ప్రత్యేకంగా దుర్గామాతను కోరుకుంటున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు స్థాయిలో విద్యను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టం చేయాలని నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతోనే గొప్ప కార్యాన్ని చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించడం సంతోషంగాఉందన్నారు. నిన్ననే రాష్ట్ర ప్రభుత్వము యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 28 నియోజకవర్గాలకు మంజూరు చేసారని ఒక్కొక్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కి సంబంధించిన దాదాపు 2500 మంది విశాలమైన భవనాలు ప్లేగ్రౌండ్స్ లైబ్రరీ కంప్యూటర్ ల్యాబ్ ఇంటర్నేషనల్ స్కూల్ను తలపించే విధంగా నుంచి సదుపాయాలు ఏర్పాటు చేసే ఈ స్కూల్లను నిర్మించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. మొదటి దశ మంజూరు సంబంధించిన అనుమతులను మంజూరు ఇవ్వడం జరిగిందని ఆ మొదటి విడత మంజూరు ఇచ్చిన 28 స్కూల్లలో 28 నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ స్కూలుకు 125 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారని అన్ని రకాలైన వసతులతో ఏర్పాటు చేస్తున్నందుకు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా విద్యా విధానాల యొక్క ప్రాధాన్యత తెలిసిన వ్యక్తిగా విద్య నేర్చుకుంటే దానిద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అదే విధంగా సమాజం ముందడుగు వేస్తుందని బలంగా నమ్మి వ్యక్తిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మకమైన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉండగా దాదాపు 5000 కోట్ల రూపాయలు విద్య కోసం ఖర్చు చేయడం అభివృద్ధికి ఇదొక నిదర్శనం అని అన్నారు. ఈ వచ్చే నాలుగైదు ఏళ్లలో అన్ని పేద బడుగు బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి పాఠశాలను తీసుకురావడానికి బట్టి కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఏ మండలానికి అమలు కావలసిన విద్యాసంస్థలు ఆ మండలంలో కొనసాగకుండా వేరే మండలంలోని కొనసాగడం దురదృష్టకరం అన్నారు. గత ప్రభుత్వం వల్ల విద్య సంస్థలన్నీ సర్వనాశనం అయిపోయాయి అనేకసార్లు విద్యాసంస్థల గురించి గత ప్రభుత్వ అధికారులతో మాట్లాడదామంటే కూడా సమయం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. త్రిబుల్ ఐటీ లాంటి గొప్ప విద్యాలయాలను అందుబాటులో లేకుండా ఉన్నవి సక్రమంగా కొనసాగించకుండా విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలు లేకుండా సర్వనాశనం దిశగా కొనసాగి చివరికి విద్యార్థులే దానిపై ధర్నాలు రాస్తారోకోలు చేసే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. స్వయంగా కేటీఆర్ వెళ్లి చూసిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించలేక పోయారని ఎద్దేవా చేశారు. జర్మనీలో కాలేజీ గోడ పై రాసిన సూక్తి గుర్తుకొస్తుంది అన్నారు ఒక దేశము నాశనము కావాలంటే ఆ దేశంలో ఉన్న విద్యా వ్యవస్థను బ్రస్ట్ పట్టిస్తే చాలు అన్నట్టుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలను బ్రస్టు పట్టించారని నేను ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెయ్యి అడ్మిషన్స్ త్రిబుల్ ఐటీ లో ఉన్న సమస్యలు ఒకటిన్నర సంవత్సరములో 15000 వరకు అడ్మిషన్లు అయ్యే విధంగా చేసానని గుర్తు చేశారు. గతంలో ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోకుండా నిర్లక్ష్యము చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున నిరుద్యోగులను గుర్తించి అక్టోబర్ 9 వ తారీఖున డీఎస్సీ పరీక్షలు రాసిన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ తొమ్మిది నెలలలో దాదాపుగా 40,000 నిరుద్యోగులకు మేలు జరిగిందని అన్నారు. అనంతరం మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లను పరిచయం చేశారు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిరీష్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, పోగుల సారంగపాణి, వెంకటరెడ్డి మంచాలు ఎల్లయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

-వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి





**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో నిర్వహించిన వెల్టూర్ ప్రీమియర్ లీగ్ గవర్నమెంట్ విజేతలకు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఉండే క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు గ్రామస్థాయి క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని క్రీడాకారులకు అండగా ఉండి ప్రోత్సహించి, క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు వద్దే శేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ మహేష్ , జగదీశ్వర్ రెడ్డి, చందు రెడ్డి, కుమ్మరి కొండన్న, ఉదయ్, రాజశేఖర్, ప్రేమ్ సాగర్, గణేష్, ధర్మేంద్ర క్రీడాకారులు పాల్గొన్నారు.

# సమాజం, ప్రభుత్వాధికారులు అణగారిన బాలికల హక్కుల గొంతు కావాలి



**తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** సమాజం, ప్రభుత్వ అధికారులు అణగారిన బాలికల హక్కుల తరపున గొంతు కావాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది డా, రాజలింగు మోతె అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఆడపిల్లలపై హింస, అఘయిత్యాలు తరచుగా జరుగుతున్నాయని, లింగ ఆధారిత వివక్ష కొనసాగుతుందన్నారు. వారి హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన వాపోయారు. మానవ సంబంధాల్లో ఏర్పడ్డ సంఘర్షణల నేపథ్యంలో బాలికలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధానంగా బాలికలు అన్ని రకాల నిర్లక్ష్యానికి, క్రూరత్వానికి దోపిడీకి గురవుతున్నరన్నారు. సరైన పోషకాహారం, గృహవసతి, వినోదం, వైద్య సేవలు అందడం లేదన్నారు. శారీరకంగా,మానసికంగా లేదా సామాజికంగా బలహీనులైన బాలికలకు ప్రత్యేక ఆదరణ, విద్య, సంరక్షణ అందడం లేదన్నారు. పాలకులు, ప్రభుత్వాలు బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి వారి మానవ హక్కులను నెరవేర్చే దిశగా వారిని శక్తివంతం చేయడంపై దృష్టిసారించాలన్నారు. బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు, విద్యలో సమాన అవకాశాలు, లింగ ఆధారిత వివక్ష, బాలికలపై హింస లేని సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కల్లూరి క్రాంతి కుమార్, ఆవుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కేకే గని పై ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర కార్యక్రమం నిర్వహణ





తెలంగాణ ముచ్చట్లు మందమర్రి: ఏరియాలోని కేకే 5 గని నందు ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం జి దేవేందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కలిసి సింగరేణి సంస్థ భవిష్యత్తులోనిర్వహించబోయే నూతన విధానాలపై ఉద్యోగులందరికీ అవగాహన కలిగించుట కొరకు బొగ్గు గనులపై ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర' అనే కార్యక్రమన్ని నిర్వహించి ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులందరికి సహపంక్తి భోజనాలు నిర్వహించాలని చాల చక్కటి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. అదే విధంగా ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత, సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు, ఉత్పత్తి వ్యయం, కంపెనీ భవిష్యత్తు, ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించే సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాల ను సాధించడానికి కార్యచరణ (ప్రణాళిక) రూపొందించడం, నూతన గనులు, థర్మల్ సోలార్ విద్యుత్, పవర్ ప్లాంట్, ఇతర వ్యాపార విస్తరణ అంశాలపై ఉద్యోగులకు, పవర్ పాయింట్ ద్వారా అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులకి, ఒప్పంద కార్మికులకు రుచికరమైన సంపక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఏఐటీయూసీ రామకృష్ణపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, సిఎంఓఏఐ మందమర్రి ఏరియా అధ్యక్షులు రమేష్, డీజీఎం ఐఈడి రాజన్న, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్, కేకే 5 గని ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య మెగా శిబిరంలో మెరుగైన వైద్యం



వనపర్తి జిల్లా ప్రతినిది తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా ఘణపురం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ప్రజలకు ఉచిత వైద్యం అందించడం కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ తాటిపర్తి సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ వి ఎస్ కాలేజీ, ఇతర హస్పటల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ముఖ్య అతిథిగా వనపర్తి ఎమ్మెల్యే టి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టి.సాయి చరణ్ రెడ్డి మాట్లాడుతూ విజయదశమి పురస్కరించుకొని ఎక్కువ మంది సేవలో పాల్గొనాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన క్యాంపుకు రవాణా సౌకర్యం కూడా ఉచితంగా కల్పించినందుకు పెద్ద ఎత్తున విజయవంతమైందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పెద్దమందడి మండల సమన్వయకర్త ఘనపూర్ సింగల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి, టి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఎం రవి నాయక్, వారి మిత్ర బృందం సహకారంతో రక్తదాన శిబిరం కూడా విజయవంతమైందని సంతోషాన్ని వెల్లబుచ్చారు. అత్యవసర సమయంలో రక్తం ఒకరి ప్రాణాలను కాపాడవచ్చు అని అందుకోసమే రక్త నిల్వలను అందించుటకు గ్రామస్థాయిలో యువతి యువకులు ముందుకు రావాలని కోరారు. మహబూబ్ నగర్ ఎస్ వి ఎస్ ఆసుపత్రి కి సంబంధిత డాక్టర్లతో వివిధ పరీక్షల నిర్వహణ కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి వారికి పరీక్షలతో పాటు అవసరమైన ఆరోగ్య మాత్రలు కూడ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్.... విజయదశమి ఉత్సవము

**- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గ్లోబల్ స్కోప్ ఉన్న దేశవ్యాప్త సంస్థ**

**- మాతృభూమి సేవ కోసం పని చేసే ఏకైక సంస్థ ఆర్ ఎస్ ఎస్**

**- స్వచ్ఛంద సేవకుల త్యాగం, తపస్సు, అంకిత భావం తో ఆర్ఎస్ఎస్ వందేళ్ల ప్రయాణం**

**- విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి**





కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలోకి అడుగుడుతున్న సందర్భంలో ఆర్ ఎస్ ఎస్ కరీంనగర్ శాఖ పథ సంచలన్ (రూట్ మార్చ్ ) కార్యక్రమాన్ని , విజయదశమి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించింది. కరీంనగర్ పట్టణం జ్యోతి నగర్ లోని సెంట్ ఆల్ఫోన్స్ హైస్కూల్లో జరిగిన విజయదశమి ఉత్సవ ప్రోగ్రాంకు ముఖ్య వక్త హాజరైన విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్ది లోకి అడుగుపెడుతున్న విశేష శుభ సందర్భమిదన్నారు. మాతృభూమి సేవ కోసం ఉద్భవించిన సంస్థ ఆర్ ఎస్ ఎస్ అని, గ్లోబల్ స్కోప్ ఉన్న ఏకైక జాతీయవాద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అన్నారు. దేశం కోసం సమాజం కోసం స్వయం సేవకుల స్వచ్ఛంద త్యాగం , తపస్సు , అంకిత భావం తో ఆర్ఎస్ఎస్ వందేళ్ళ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగించిందన్నారు. డాక్టర్ జి విజయదశమి రోజున ఆర్ఎస్ ఎస్ ను నాగపూర్ లో స్థాపించడం జరిగిందని , పదిమంది చిన్నపిల్లలతో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా శాకోప శాఖలుగా విస్తరించి, నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్రమశిక్షణ కలిగిన ఆర్గనైజేషన్ అని, సంఘ కార్య పద్ధతి , విశేషతలతో ప్రస్తుతం ఈ స్థాయికి వచ్చిందన్నారు. ముఖ్యంగా సంఘ కార్య పద్ధతిలో ప్రధానమైనది మూలమైనది శాఖ అని, దీన్ని వికసింప చేయడానికి బైటక్ , అభ్యాస వర్గ, సాంఘిక్ లు తోడ్పడుతాయన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన సంక్షేమ ట్రస్టు ట్రస్ట్ బల్మూరి కర్ణాకర్ రావులు మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు డాక్టర్ రమణాచారి , జిల్లా సంఘచాలక్ నిరంజన చారి , హన్మండ్ల శ్రీనివాస్ రెడ్డి లతోపాటు స్వయం సేవకులు పాల్గొన్నారు.

# దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-వేములవాడ రూరల్ ఎస్సై : మారుతి**

**- 24 గంటలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(వేములవాడ) అక్టోబర్ 10 తెలంగాణ ముచ్చట్లు : రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ పరిధిలోని గ్రామాల ప్రజలు దసరా పండుగ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ రూరల్ ఎస్సై మారుతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వేములవాడ రూరల్మండలంలోని నూకలమర్రి, ఫాజుల్ నగర్, వట్టెంల,మర్రిపల్లి,పలు గ్రామాలలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తా మని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మైనర్లకు వానహనాలు ఇవ్వద్దని సూచించారు. ప్రజలు సంతోషంగా దసరా వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల కోసం సన్నద్ధం అయ్యే యువత అనవసరంగా గొడవలు పడి కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. ముఖ్యంగా నేర చరిత కలిగిన వారు, రౌడీ షీటర్స్ వేడుకలను ఆసరాగా తీసుకొని ఎలాంటి చర్యలకు పాల్పడ్డా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై మారుతి వెల్లడించారు.

# పసుపు,కుంకుమ లతో సోమశిల జలాలకు స్వాగతం

కందుకూరు,తెలంగాణ ముచ్చట్లు : కందుకూరు నియోజకవర్గం లోని రాళ్లపాడు ప్రాజెక్టుకు నెల్లూరు జిల్లా సోమశిల ప్రాజెక్టు నుంచి తరలివస్తున్న గంగమ్మకు పాడిపంటల సమృద్ధిగా పండాలి అంటూ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు పసుపు కుంకుమ పూలు,చీర సమర్పించారు. కొబ్బరికాయ కొట్టి మంగళ హారతి ఇచ్చి స్వాగతం పలికారు. కందుకూరు ప్రాంతానికి సోమశిల ప్రాజెక్టు నుంచి రావలసిన నీటిని సోమశిల ఉత్తర కాలువ ద్వారా విడుదల చేశారు. ఆ నీరు మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరు, ఏఎస్ పేట, కలిగిరి, కొండాపురం మీదుగా రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుకుంది. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు గారు స్థానిక మండల నాయకులు మరియు రైతులతో కలిసి ఉత్తర కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి పెన్నమ్మకు మంగళహారతి ఇచ్చారు. నీరు నిరంతరాయంగా సరఫరా జరిగి నియోజకవర్గం పాడిపంటలతో సస్యశ్యామలం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, ముఖ్యంగా నీటిపారుదల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు సూచనలతో ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు గారు మరియు జిల్లా మంత్రివర్యులు పొంగూరు నారాయణ గారు ఆనం రామనారాయణ రెడ్డి గారి సహకారంతో నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు నుంచి మన రాళ్లపాడు రిజర్వాయర్ రావలసిన 1.5 టిఎంసి నీటిని విడుదల చేయడానికి కృషి చేశారని తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్టు కాలువ మరమ్మత్తులకు, గేట్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 35 లక్షల రూపాయలు విడుదల చేశారని తెలిపారు . కాలువలలో పూడికలు తొలగించి నీరు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అక్కడినుంచి కొండాపురం మండలం జిర్రావారిపాలెం వద్ద సోమశిల ఉత్తర కాలవ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహించే కాలువను పరిశీలించారు. అక్కడక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించారు. చిన్నపాటి బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన రాళ్లపాడు రిజర్వాయర్ కు చేరే విధంగా కృషి చేస్తానని ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారితో మాట్లాడి ఇద్దరం కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణపార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ, పోలీసు అధికారులు , సిబ్బందికి విజయ దశమి శుభాకాంక్షలు తెల్పిన జిల్లా ఎస్పీ







నంద్యాల జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నేడు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా . ఆద్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసు కార్యలయం నందు గల అర్మడు రిజర్వ్ విభాగం నందు గల ఆయుధాగారం నందు దుర్గామాతకు అత్యంత భక్తి శ్రద్ధలతో జిల్లా ప్రజలు మరియు జిల్లా రాష్ట్ర పోలీసులు సుఖఃశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా. ప్రత్యేక పూజలు చేశారు. ఆనవాయితీ ప్రకారం పోలీసు ఆయుధాగారంలోని పోలీసులు దైనందిన విధుల్లో వినియోగించే అన్నిరకాల ఆయుధాలకు మరియు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు ముందుగా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తు దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు, జిల్లా %డ% రాష్ట్ర పోలీసులు సంతోషంగా జీవించాలని,జిల్లా పోలీసులకు తమ దైనందిన విధులు, సేవల్లో విజయాలు చేకూరాలని , ఆయు:రారోగ్యాలతో ప్రజలతో మమేకమై పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందేలా పోలీసు విధులు ఉండాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %చీ%.యుగంధర్ బాబు గారు, నంద్యాల సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, జిల్లా సాయుధ పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**కరీంనగర్ జిల్లా , తెలంగాణ ముచ్చట్లు :** కరీంనగర్ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగర అంగరంగ వైభవంగా జరిగాయి తొమ్మిది రోజులపాటు పవిత్రంగా భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు తరతరాల నుండి వస్తున్న సంప్రదాయంగా జరుగుతున్న తెలంగాణ సభ్యుల బతుకమ్మ చిన్న పెద్ద తేడాలేకుండా ఆటపాటలతో సందడిగా మారిన తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పరంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగ కాలనీలో సభ్యుల బతుకమ్మ వేడుకలో భాగంగా చిన్ననాటి మిత్రులు కలిసి ఆనందంగా బతుకమ్మ వేడుకలు జరుపుతున్నారు గురువారం రోజు బొమ్మకల్ చెరువులో బతుకమ్మ వీడ్కోలు చెప్పటం జరిగింది, ఈ కార్యక్రమంలో మహిళా మిత్రులు శకుంతల,స్వప్న, శారద, లావణ్య, మహిజ, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని లేకుంటే తెలంగాణలో

# కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం

### భూక్యా తిరుపతి నాయక్ బంజారా జేఏసీ చైర్మన్ హెచ్చరిక



**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** లంబాడి ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలు రాజకీయంగా ఎదగొద్దు, రాజకీయంగా ముందుకు రావద్దని రేవంత్ రెడ్డి గారు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి గారు ఆనాడు లంబాడి బిడ్డలను కించపరుస్తూ సారాకు, 500 నోట్లకు ఓట్లు వేస్తారని మాట్లాడడం జరిగింది. అయ్యా రేవంత్ రెడ్డి గారు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాబోయే రోజుల్లో నీ మీద నీ ప్రభుత్వం మీద రాజకీయ ఉద్యమాన్ని చేపడుతాము. నీ మోసాన్ని ఎండగడుతాము. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో మీ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఎన్ని , మా సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఎన్ని అని చూస్తే మీకు ఒక్కటంటే ఒక్కటి కూడా మంత్రి పదవి రాదు, కానీ ఇవాళ ఇదే లంబాడీలు ఓట్లు వేసి గెలిపిస్తే లంబాడీలకు పంగనామాలు పెడతావా. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి గారు ఒక్కసారి ఆలోచించమని డిమాండ్ చేస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారి శిష్యుడు పాలన ఇదేవిధంగా కొనసాగిస్తే రాబోయే రోజుల్లో లంబాడీల ఆగ్రహానికి గురికాక తప్పదు. మంత్రివర్గ విస్తీర్ణతలో లంబాడీలకు అవకాశం కల్పించాలని లేకుంటే ఓట్లేసి గెలిపించిన ప్రజలే తిరగబడి తెలంగాణలో తిరగకుండా పాత్ర ఇస్తారని లంబాడి ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిపై ఒత్తిడితీసుకొచ్చి మంత్రి పదవి వచ్చే విధంగా చూడాలని లేకుంటే తెలంగాణ ఉద్యమం లాగా తమ ఇంటి ముందు రాజీనామాలు చేయమని ఉద్యమించిన తప్పదని హెచ్చరించారు.

# తెలంగాణ తెలుగుదేశం పార్టీ కీ పూర్వ వైభవం తీసుకురావాలి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలుగు దేశం పార్టీ నీ తిరిగి పునర్వైభవం కీ ప్రతి తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేసే విధంగా ముమ్మరం చేయాలని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి. జె దశరథ్ ఈసందర్భంగా పత్రికలవారితో మాట్లాడుతూ త్వరలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర శాఖకు సంబంధించిన అంశాలను గురించి ప్రతి తెలుగు దేశం పార్టీ సీనియర్ నేతల ద్వారా ఏపాటి కప్పుడు సమాచారాన్ని తీసుకొంట్టు న్న పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలంగాణలో దృష్టి పెడుతున్నారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు ముఖ్యంగా మండల కేంద్ర లలో నూతన కమిటీ ద్వారా గ్రామ కమిటీలు ఏర్పాటు చేసీ తద్వారా నియోజక వర్గం నుంచి కూడా కొత్త పాత కలయికతో నియోజక వర్గం కమిటీలు ఏర్పాటు చేసే ఆలోచనలో నారా చంద్రబాబు నాయుడు తన మార్క్ తెలివితేటలు ఉన్న యువతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా నియోజక వర్గం కమిటీలు అనంతరం డివిజన్ కమిటీలు ఏర్పాటు చేసి తద్వారా జిల్లాల అధ్యక్షులను ఎంపిక చేసే విధంగా ముమ్మరం చేస్తున్నారని దశరథ్ తెలిపారు అదే విధంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ కీ రాష్ట్ర అధ్యక్షుని నియమిచ నున్నారని దశరథ్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా వున్న దాదాపు 600.మండలాలు పైగా వున్న మండలా లనుండి జనాభా ప్రతి పాదన లేకల ప్రకారం బడుగు బలహీనవర్గాలకు చెందిన అనేక మంది వారికీ తెలుగు దేశం పార్టీ మండల కమిటీ లో ప్రాధాన్య దిశగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని దశరథ్ తెలిపారు ముఖ్యంగా తెలంగాణలో అధిక శాతం వారికీ బీసీ .ఎస్ సీ. ఎస్టీ వారికీ 33.జిల్లాలకు నూతన జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయనున్నారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు. త్వరలోనే తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖకు నూతన రాష్ట్ర అధ్యక్షుని ఏంపిక. జె దశరథ్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి అన్నారు.

## లాడ్జిలు, శివారు ప్రాంతాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

### - హుజురాబాద్ టౌన్ సీఐ తిరుమల్ గౌడ్











**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** హుజురాబాద్ పట్టణంలోని పలు లాడ్జిలను, పట్టణ శివారులోని పలు ప్రాంతాలను పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ జి తిరుమల్ గౌడ్ తెలిపారు. సద్దుల బతుకమ్మ దసరా సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను, పట్టణంలో కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు ఉన్నారా అన్న కోణంలో తనిఖీలు చేసినట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని పలు లాడ్జిలను తనిఖీ చేసి అందులో ఉంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. హుజురాబాద్ చుట్టుపక్కల కొత్తగా నివసిస్తున్న వారిని విచారించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం ముంతల బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో



**కామారెడ్డి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** కామారెడ్డి జిల్లా పోతాయిపల్లి దుర్గామాత వద్ద అన్నదాత కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సుమారుగా 2000 మందికి అన్నదానం చేసిన ముంతల బ్రదర్స్ వారికి దుర్గామాత ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని దుర్గ మాత సంఘ సభ్యులు గ్రామస్తులు పెద్దలు గ్రామ యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పోతాయిపల్లి ప్రజలకు ముంతాల బ్రదర్స్ అన్ని దానాల కన్నా అన్నదానం చేస్తే దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయంటూ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు గొప్పవాళ్లు తెలుసుకొని వివిధ రకాల కార్యక్రమాల్లో ముందుకు రావాలని ముంతల బ్రదర్స్ వారు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ సుమారుగా 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది





## ప్రేమ్నగర్ బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో బతుకమ్మ సంబరాలులోఅంగరంగ వైభవం గా మహిళలు పాల్గొని ఆట పాట లతో దాండియా తో ఊర్రుతలుగించారు. మహిళమానులు, విద్యార్థులు బతుకమ్మ.... బతుకమ్మ.. ఉయ్యాలో అంటూ భక్తి బావంతో బతుకమ్మను (గౌరమ్మ ) అటుకులు బెల్లం తో నైవేద్యం సమర్పించి మున్సిపాలిటీ వారు తాత్కాలికంగా నిర్మించిన నీటి బావిలో నిమజ్జనం చేసారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలో... అనుమల్ల కుటుంబ సభ్యులు



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ సామజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి కుటుంబ సభ్యులు సద్దుల బతుకమ్మ వేడుకలలో భాగంగా తీరొక్కపూలతో అందంగా అలంకరించిన బతుకమ్మను ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో కొత్తపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.

# ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు

### - మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్ : వడ్లూరి గంగరాజు



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(చొప్పదండి), తెలంగాణ ముచ్చట్లు :** కరీంనగర్ జిల్లా, చొప్పదండి మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ వడ్లూరి గంగరాజు ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భగవంతుడు ప్రజలకు సుఖశాంతులు కలిగించాలని, పాడిపంటలు ఇవ్వాలని,పిల్లలకు మంచి చదువులు,ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు"తెలియజేస్తున్నానని వడ్లూరి గంగరాజు పేర్కొన్నారు.



## రాష్ట్ర మరియు వైరా నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు

**ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం, తెలంగాణ ముచ్చట్లు :** దసరా పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు రాష్ట్ర మరియు వైరా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని వివరించారు. దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలనీ, ప్రజలందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని లకావత్ గిరిబాబు దుర్గామాతను ప్రార్థించారు.

# శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి.. 248 గ్రాముల వెండి కానుక..



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : శుక్రవారం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి మార్టేరు కి చెందిన కె. శ్రీనివాస రెడ్డి శ్రీ దేవి దంపతులు 248 గ్రాముల వెండి కానుకగా అందచేసినారు వీరికి ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీమద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించినారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ప్రసాదం శేషవస్త్రం అందచేసినారు.

# శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన... బంటుమిల్లి శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారు

## - అమ్మవారికి పానకాల కావిళ్ళు సమర్పించుకున్న భక్తులు







పాలకోడేరు, తెలంగాణ ముచ్చట్లు : పచ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం శృంగ వృక్షం శివారు బంటుమిల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి దేవస్థానంలో 18 వ వార్షికోత్సవ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ దుర్గా దేవి అలంకరణలో శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను గత 18 సంవత్సరాల నుండి శ్రీ పెద్దింట్లమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం కుంకుమ పూజలు జరుగుతున్నాయని, భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. ఈ రోజు శ్రీ దుర్గా దేవి అలంకరణ లో శ్రీ పెద్దింట్లమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారన్నారు. అమ్మవారి గుడి దగ్గర నుండి ప్రారంభమై గ్రామ నలువీధుల గుండా మేళతాళాల తో తిరుగుతూ భవానీ మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తు న అమ్మవారికి పానకాల కావిళ్ళు సమర్పించారు.

# జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## - కలెక్టర్ డాక్టర్ జి. సృజన



విజయవాడ , అక్టోబర్10: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పర్వదినం జిల్లా ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో మౌలిక వసతుల కల్పన, విద్యా, ఉపాధి, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలలో గణనీయమైన విజయాలు సాధించేందుకు ఈ విజయదశమి పునాది కావాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు తోడుగా నిలవాలన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ




భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : మానవతా సాంఘిక సేవా సంస్థ, భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం హెచ్.ఐ.వి బాదిత కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా, ఎ.ఆర్.టి. సెంటర్ వైద్యులు డా ఎం. గోవింద బాబు, రాంబాబులు మాట్లాడుతూ మానవతా సంస్థ చేపట్టే కార్యక్రమాలు అభినందనీయమైన వని, ప్రతినెల హెచ్ఐవి బాధిత కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బుద్దరాజు వెంకటపతి రాజు, డైరెక్టర్ ఇందుకూరి ప్రసాద్ రాజు, కో చైర్మన్ కారుమూరి నరసింహమూర్తి (బాబు), చేకూరి ఝాన్సీ లక్ష్మి, కోశాధికారి జి.కె.వి.వి. ప్రసాద్ లు మాట్లాడుతూ హెచ్.ఐ.వి. బాదిత కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తున్నప్పటికీ స్వచ్ఛంద సంస్థలు, దాతలు వారికి పౌష్టికాహారం అందించడం వల్ల ఇమ్యూనిటీ పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు, ఈ నెల భీమవరం, మానవతా సంస్థ సౌజన్యంతో 30 మంది పిల్లలకు పౌష్టికాహారంగా పప్పు దినుసులు, వంటనూనె ,డ్రైఫ్రూట్స్ కిట్లుగా అందించామని, సంస్థ డైరెక్టర్ పళ్ళ శేష లీల సౌజన్యంతో పులిహోర, పెరుగన్నం ప్యాకెట్లు అందించామని, సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో.చైర్మన్ కార్మూరి నరసింహమూర్తి(బాబు), కోశాధికారి %+.ఖ.ఎ.ఎ%.ప్రసాద్, ఏ. ఆర్ టి సెంటర్ వైద్యులు ఎం. గోవిందబాబు, డా. రాంబాబు, ఇందుకూరి ప్రసాదరాజు, చింతలపాటి రామకృష్ణంరాజు, కొరటాని గంగాధర్, వై.ఆర్.జి. కేర్ రాజి, తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ శాఖలన్ని స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిరంతరం చేయాలి




భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ శాఖలన్ని స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిరంతరం చేయాలని భీమవరం హెడ్ పోస్టల్ కార్యాలయ ఇన్ ఛార్జ్ పీ సంధ్యారాణి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తపాల శాఖ వారోత్సవాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన, పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. సంధ్యారాణి మాట్లాడుతూ తపాల వారోత్సవాల్లో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ మాట్లాడుతూ మన పరిశుభ్రతే మనకు ఆరోగ్యామని, పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణకు మూల ధారమని, పోస్టల్ శాఖ ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రధాని మోది ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవ నిరంతరం ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధిగా చేయాలని, పరిశుభ్రత విషయంలో బాధ్యత వహించాలని అన్నారు. ఈనెల 14న స్టాంప్ ల నాణేల ప్రదర్శన, 15న విద్యార్థులకు పోటీలు, 16న ముగింపు వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పోస్టల్ శాఖ కార్యాలయ ప్రాంగణంలోను పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో పీఆర్ వో సత్యనారాయణ, ఎస్పీసివో లెనిన్ బాబు, కేశవరపు దుర్గారావు, బండి సత్యనారాయణ, కందుల భాస్కరరావు, పోస్ట్ మాన్లు జి రవికుమార్, డి నరేంద్ర దేవ్, బి సన్నీ డియెల్, డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ కృష్ణానది ఒడ్డున పున్నమి ఘాట్ వేదికగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన నారీశక్తి విజయోత్సవం కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత





అమరావతి,తెలంగాణ ముచ్చట్లు : విజయవాడ కృష్ణానది ఒడ్డున పున్నమి ఘాట్ వేదికగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన నారీశక్తి విజయోత్సవం కార్యక్రమం లో హెూం మంత్రి వంగలపూడి అనిత. అవమానాలను ఆభరణాలు గా మలచుకుని ముందుకు సాగుతున్న స్త్రీ మూర్తులకు పాదా భివందనం. అన్ని రంగాల్లో రాణిస్తు న్న మహిళల సేవలను స్మరించుకుని సత్కరించుకోవడం మహాపర్వ దినంతో సమానం. భార్యంటే భర్త బాధ్యతల్లో సగం అన్న మాటకు నారా భువనేశ్వరి నిదర్శనం. కష్టాలను అధిగమించి సాధించే ప్రతి మహిళా విజయమే శక్తి విజయోత్సవం. కోట్లాది మంది ప్రజల ఆశయ సాధన కోసం ముందుకు నడిచే సీఎం చంద్రబాబు నాయుడు గారి వెనకున్న శక్తి నారా భువనేశ్వరి. సమాజ అభివృద్ధి కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం. లాలనలో అమ్మలు..శాంతి భద్రతలు కాపాడడంలో శివంగిలు మా ఐపీఎస్ అధికారులు. విజయవాడ వరదల నుంచి సాక్షాత్తు దుర్గమ్మే కాపాడింది. స్వేచ్ఛగా బయటకి వచ్చి సమాజం కోసం కృషి చేసే ప్రతి మహిళకు అభినందనలు. శక్తి విజయోత్సవానికి శ్రీకారం చుట్టిన నారా భువనేశ్వరి గారికి, పర్యాటక శాఖ మంత్రి సహా అధికారులకి అభినందనలు. శక్తి విజయోత్సవం కార్యక్రమం నిర్వహణ ప్రతి విజయదశమిలో ఒక ఆనవాయితీ కావాలి.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇంటూరి రాజగోపాల్ (చిన్న)



జగ్గయ్యపేట టౌన్ అక్టోబర్ 11 తెలంగాణ ముచ్చట్లు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) ను నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు మంజూరు అయ్యాయని. పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇంటూరి రాజగోపాల్ ను కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను వెలువరించారు. ఈ సందర్భంగా ఇంటూరి చిన్న మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పార్టీ ఉన్నతికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇంటూరి చిన్న తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో గుడివాడ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది

## - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్
## - గుడివాడ కూటమి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాంత్
## - అఖండ మెజారిటీతో వెనిగండ్ల రామును గెలిపించిన.....గుడివాడ ప్రజలకు ధన్యవాదాలు



గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గుడివాడ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు కావాల్సిన సంపూర్ణ సహకారాన్ని సీఎం చంద్రబాబు ,నారా లోకేష్ అందిస్తారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.... విద్యావంతుడు, సేవా తత్పరుడైన వెనిగండ్ల రామును అఖండ మెజార్టీతో గెలిపించిన గుడివాడ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. గుడివాడ పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్సీ శ్రీకాంత్..... ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో ఎమ్మెల్సీ శ్రీకాంత్ కొద్దిసేపు ముచ్చటించారు. గుడివాడ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేయగా..... కూటమి ప్రభుత్వంలో గుడివాడకు ప్రత్యేక స్థానం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ అన్నారు. అనంతరం శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ ఉన్నత విద్యా వంతుడు సేవా భావం కలిగిన రామును అఖండ మెజారిటీతో గెలిపించిన గుడివాడ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలోనే ఎంత ప్రాముఖ్యత కలిగిన గుడివాడలో పర్యటించడం సంతోషంగా ఉందని..... గుడివాడకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, పెద్దు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో ఉత్తర లైట్లు ప్రకాశం...



యు. ఎస్. తెలంగాణ ముచ్చట్లు : అమెరి కా అంతటా ఉన్న ఆకాశంలో ఉత్తర లైట్లు ప్రకాశవంతంగా కనిపి స్తాయి , తీవ్రమైన భూ అయస్కాంత తుఫాను గురువారం రాత్రి యునై టెడ్ స్టేట్స్‌లోని అనేక ప్రాంతాలకు అద్భుతమైన కాంతి ప్రదర్శనలను తీసుకు వచ్చింది , శాన్ ఆంటోనియో వరకు దక్షిణాన ఉన్న ఆకాశం మెజెంటా మరియు ఆకుపచ్చ రంగులతో నిండి కనిపించింది.


తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# పి వి రావు మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నియామకం



కాళ్ళ, తెలంగాణ ముచ్చట్లు :ఉండి నియోజకవర్గం కాళ్ల మండలం కాళ్ళకూరు గ్రామం లో పి.వి రావు మాల మహానాడు కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాద్ అధ్యక్షతన జిల్లా కమిటీ నియామకాలు ప్రకటించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా కాళ్ళకూరు గ్రామానికి చెందిన గుడిసె.అనిల్ కుమార్ ను జిల్లా అధ్యక్షులుగా మరియు కాళ్ళ గ్రామానికి చెందిన దళిత నాయకులు మర్రి కృపాదానం జిల్లా ఉపాధ్య క్షులుగా మరియు అదే గ్రామానికి చెందిన తాళ్లూరి. రాజ్ కుమార్ ను పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రాలు అందించి నియమిం చడం జరిగింది కార్యక్రమంలో పి.యుప్తా ఓ.చిట్టిబాబు డి సునీల్, ఎస్ .చినబాబు ఎం మోషే ,పి .ప్రసాద్ ,కే .రాజేష్ ఎస్ .సిద్దు ,సి.హెచ్. నరసింహ రాజు ఇ. సుధీర్ కుమార్, ఓ చింటూ, డి .పాల్, పి .నవీన్, డి .ఏసు రత్నం, డి.రాజేష్ పి వి రావు మాల మహానాడు మీడియా ఇంచార్జి ,దేవ రాజేష్ మొగల్తూరుమండలఅధ్యక్షుడు ఇంజేటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు... అమ్మవారికి సారె సమర్పణ





భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో దేవి శరన్నవరాత్రులలో భాగంగా శుక్రవారం మహిషాసురమర్ధిని దేవి అలంకారం లో దర్శనమిచ్చారు. ఈలంపూడి కి చెందిన ఎం. శ్రీనివాస్ రాజు అన్నపూర్ణమ్మ దంపతులు శ్రీ మావుళ్ళమ్మ వారికీ వివిధ రకాల పండ్లు, స్వీట్స్, పూల దండలతో అమ్మవారికి సారె సమర్పించారు. వీరికి ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించినారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు.

# ప్రత్యేక అలంకరణ లో శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారు





పాలకొల్లు,తెలంగాణ ముచ్చట్లు :శుక్రవారం పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం నందు పార్వతి అమ్మవారు మహిషా సుర మర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణ లో శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు తెలియజేసారు.

# ఏఐసిసిమెంబర్, నరసాపురం పార్లమెంట్ ఇంచార్జి కె.బి.ఆర్ నాయుడు జిల్లా పర్యటన

## - స్వాగతం పలికిన పార్టీ నాయకులు కార్యకర్తలు



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : ఏఐసిసిమెంబర్, నరసాపురం పార్లమెంట్ ఇంచార్జి కె.బి.ఆర్ నాయుడు పచ్చిమగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రావడం జరిగింది. వీరికి భీమ వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్" అంకెం సీతారామ్, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగ తం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయం లోసమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన కె.బి.ఆర్ నాయు డు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజు లైనా మాటలు గారడి లానే ఉన్నాయని, రాష్ట్ర పురోగాభివృ ద్ధిని నాశనం చేయద్దు మోది ప్రభుత్వం టీడీపి పై ఆధారపడి ఉంది ప్రత్యేక హెూదాను తీసు కుని రండి, స్టీల్ ప్లాంట్ ను అడ్డు కుని కాపాడుకోవాలి 4200 తాత్కాలిక కార్మి కులకు న్యా యం చేయండి, 32 మంది మృతి చెందారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ రక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది, చంద్రబాబు నోరు ఎందుకు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. డిల్లి వెళ్లి రావడం కాదు విభజన హామీ లను నెరవేర్చాలని డిమాండ్ చేయాలి. మోడీతో కుమ్మక్కు అవద్దు రాహుల్ ప్రధాని అవ్వ డం ఖాయం, ప్రత్యేక హెూదా మొదటి సంతకం. విశాఖ స్టీల్ ను కాపాడుతాం ఆంధ్ర ప్రజల ను ఆదుకుంటాం నరసాపురం నియోజవరర్గన్ని అభివృద్ధి చేస్తాం. విశాఖ ఉక్కు లో అన్యా యం జరిగితే రోడ్డు కు ఎక్కి ఉద్యమిస్తామని మోసాలు చేస్తున్నారని ప్రజలు గ్రహిస్తు న్నారు వేరే వాళ్ళకి దారా ధత్తం చేయడానికి కేంద్రం ముందు ఉంటుందని ఆయన తెలియ జేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం.సీతారామ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి సమస్య పై పోరాటాలు చేస్తాం భీమవ రంలో రహదారి సమస్యలు ఎక్కువ గా ఉన్నాయి, పెన్షన్లు లో కూడా ఇబ్బందులు ఉన్నా యి వాటిని పరిష్కరించాలి ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారు వచ్చే ఎన్నికల్లో రాహుల్ ప్రధాని అవ్వడం ఖాయం అని తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఉన్న మహా త్మాగాంధీ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ వెంకట గోపాలకృష్ణంరాజు, జంపాల సుబ్రహ్మణ్యంరాజు( జె.ఎస్ ఆర్), కడలి రామారావు తణుకు నియోజ కవర్గ ఇన్చార్జ్, మద్దాల సాయి కుమార్, జిల్లా యూత్ అధ్యక్షు లు సోము నాగ కేశవ బాబు, భీమవరం టౌన్ అధ్యక్షులు బోణం రవి కుమార్, వీరవాసరం మండల ప్రెసిడెంట్ మేడపాటి సాగర్, ఆకుల తేజ, గంజల సుబ్రహ్మణ్యం, కొల్లి సత్య శ్రీనివాస్ , గౌరీ నాయుడు, సోడదాసి సెల్వియా, రత్నా మణి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు భరోసానిద్దాం, సమాన హక్కులు అందిద్దాం

## - ఆడపిల్లల భద్రత మనఅందరి బాధ్యత
## - జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి



భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : బాలికలకు అన్ని విధాలా అండగా నిలవడంతోపాటు, వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం నందు అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గోడ ప్రతులను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాలని పిలుపునిచ్చారు. బాలికలకు అన్ని విధాలా అండగా నిలుస్తామని, వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం తరపున బాల బాలికలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. బాలల హక్కులు, బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వారిపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. బాలికల సాధికారత కోసం అత్యంత శక్తివంతమైన సాధనాల్లో విద్య ఒకటని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆరోగ్యవంతమైన జీవితాలను గడుపుతారన్నారు. చదువు వలన వివాహాన్ని ఆలస్యం చేసే అవకాశం ఉందని, తక్కువ పిల్లలను కలిగి ఉంటారని ఇది పేదరికం యొక్క చక్రాన్ని విచ్చిన్నం చేయడానికి సహాయ పడుతుందన్నారు. బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారికి చక్కని చదువు, ఆరోగ్యం అందించాలని, వారి సంక్షేమానికి కృషి చేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కోరారు.గోడ ప్రతులు ఆవిష్కరణ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఐసిడియస్ పిడి పి.సుజాతా రాణి, జిల్లా చైల్డ్ సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, నోడల్ అధికారి పి.విజయలక్ష్మి, పివో ఐసి పి.మమతశ్రీ, సోషల్ వర్కరు పి.జేమ్స్, ఓఆర్డబ్ల్యాయస్ పి.వెంకటేష్, డిసి అండ్ క్రాఫ్ ఎన్జీవో సి.హెచ్.జాన్సన్ కెనడి, జిల్లా ఐసిడియస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు ను కలసిన చెంచల బాబు యాదవ్



దుత్తలూరు,తెలంగాణ ముచ్చట్లు :మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను దసరా సందర్భంగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్ గౌరవ పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజక వర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు.మెట్ట ప్రాంతం అయ్యిన ఉదయగిరి నియోజక వర్గం కు అధిక నిధులు కేటాయించుటకు తమ వంతు సహాయం అందించాలని కోరామని తెలిపారు.




# మద్యం షాపులకు సెప్టెంబర్ 14న డ్రా తీయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - పెద్దఅమిరం నిర్మలాదేవి కళ్యాణ మండపంలో మద్యం షాపులు డ్రా కు ఏర్పాట్లు
## - అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి డ్రా ప్రక్రియను విజయవంతం చేయాలి
## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహణను నిబంధనల మేరకు పటిష్టవంతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మద్యం షాపుల డ్రా ప్రక్రియపై ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అక్టోబర్ 14న పెద్ద అమిరం నిర్మలాదేవి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన మద్యం షాపుల డ్రా ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పటుతోపాటు, ట్రాఫిక్ నియంత్రణకు, పార్కింగ్ కు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరా లో అంతరాంగం లేకుండా ముందస్తుగా జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రా జరిగే ప్రాంతంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను, త్రాగునీటి ఏర్పాట్లకు ఆదేశించారు. డబ్బులు లెక్కించడానికే అవసరమైన లెక్కింపు మిషన్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. అక్టోబరు 12, 13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, 14వ తేదీ మద్యం షాపుల కోసం లాటరీ తీయడం జరుగుతుందని తెలిపారు. అదే రోజు కేటాయింపు ప్రకియను పూర్తి చేస్తామని, అక్టోబరు 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపులకు శుక్రవారం సాయంత్రం నాటికి సుమారు 4,400 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తుకు అన్ లైన్ తో సహా అన్ని విధానాలలో 11వ తేదీ రాత్రి 7.00 గంటలలోపు దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. ప్రతి దరఖాస్తుదారునికి లాటరీ నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మద్యం షాపుల డ్రా ప్రక్రియను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి డా.ఆర్.ఎస్.కుమారేశ్వరన్, డిపో మేనేజర్ రంగా రెడ్డి, సహాయ ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి, డిఎస్పి ఆర్.జి.జయ సూర్య, జిల్లా గణాంక శాఖ అధికారి ఏ.గణేష్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా గొల్లలకోడేరు గ్రామంలో అఖండ జ్యోతుల గ్రామోత్సవం, నిప్పుల గుండం ప్రవేశం





పాలకోడేరు తెలంగాణ ముచ్చట్లు : దసరా మహోత్సవ వేడుకల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామంలో గురువారం బ్రహ్మశ్రీ చేబ్రోలు రాఘవేంద్ర శర్మ ఆధ్వ ర్యంలో నియ మ నిష్టలు భక్తిశ్రద్ధలతో లోక కళ్యాణార్థం అఖండ జ్యోతులతో గ్రామోత్సవం నిర్వహించారు ..అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ సోమేశ్వర స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో సుమారు 100 మంది భవాని దీక్షపరులు భక్తులు నిప్పుల కుండం ప్రవేశం చేశారు.

# సినిమా న్యూస్



## అందాల నభా దేవి సోగసు చూడ తరమా!


సుధీర్ బాబు హీరోగా నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో 2018లో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే అందంతో పాటు నటిగా మంచి మార్కులు సొంతం చేసుకుంది. చలాకీ అమ్మాయి, క్యూట్ పక్కిటి అమ్మాయి అనే ట్యాగ్ ను సొంతం చేసుకున్న నభా నటేష్ వరుసగా పలు తెలుగు సినిమాల్లో నటించింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఈమె పోషించిన పాత్ర చాందిని పాత్రను ప్రేక్షకులు ఓన్ చేసుకుని భలే ఉందంటూ ప్రశంసలు కురిపించారు. ఆ సినిమా తర్వాత టాలీవుడ్‌లో బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ కరోన మొత్తం మార్చేసింది. కరోనా కారణంగా ఒకటి రెండు ఆఫర్లు చేతి వరకు వచ్చి క్యాన్సల్ అయ్యాయి. అయినా పట్టు వదలకుండా వరుసగా సినిమాలు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. తాజాగా డార్లింగ్ అనే వెబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ మరోసారి తన నటనతో మెప్పించింది. అందులో విభిన్నమైన పాత్రను పోషించి నటనకు ఆస్కారం ఉండటంతో దుమ్ము రేపింది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈమె రెగ్యులర్ గా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి అందమైన ఫోటోలు షేర్ చేసింది. ఈసారి నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలు ప్రత్యేకంగా నిలిచాయి. ఒక దేవ కన్య, దేవి రూపంలో అలంకరించుకుని, విభిన్నమైన చీర కట్టులో కనిపించడం ద్వారా నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న నభా నటేష్ కి టాలీవుడ్ తో పాటు ఇతర భాషల్లోనూ ఆఫర్లు తగినంతగా రావడం లేదు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా నభా అందాల ఆరబోత



ఫోటోలు కాకుండా సినిమాల్లో ఆమె అందం, నటన చూసే అవకాశం దక్కాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## 'చుట్టమల్లే' బీటీఎస్ వీడియో

## జెల్లీ ఫిష్ లకు జంకిన జాన్వీ!



'దేవర' సినిమాతో సక్సెస్ ఫుల్ గా టాలీవుడ్ లో అడుగుపెట్టింది బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. జూనియర్ ఎన్టీఆర్ కు జోడీగా, తంగం అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో విశేషంగా ఆకట్టుకుంది. స్క్రీన్ స్పేస్ తక్కువే ఉన్నప్పటికీ, ఆమె అందానికి ఆడియన్స్ ఫిదా అయ్యారు. తారక్ తో ఆమె పంచుకున్న కెమిస్ట్రీకి మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఈ మూవీ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న జాన్వీ.. తాజాగా 'చుట్టమల్లే' పాటకు సంబంధించిన బీటీఎస్ వీడియోలు, ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దేవర పార్ట్-1లో 'చుట్టమల్లే' పాట ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రిలీజ్ కు ముందు ఇంటర్నెట్ లో ట్రెండ్ క్రియేట్ చేసిన ఈ రొమాంటిక్ మెలోడీ.. రిలీజ్ తర్వాత థియేటర్లను షేక్ చేసింది. సినిమాలో ఈ సాంగ్ వచ్చినప్పుడు థియేటర్లన్నీ ఆహా సౌండ్ తో మారుమ్రోగిపోయాయి. అయితే ఈ పాట షూటింగ్ ఎలా జరిగిందనే వివరాలు తెలియజేస్తూ, జాన్వీ కపూర్ తన ఇన్స్టాగ్రామ్ లో బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోను పంచుకుంది. ఇవి నెట్టింట వైరల్ గా మారాయి. 'చుట్టమల్లే' పాటను థాయిలాండ్ లోని కోహ్ హాంగ్ ఐలాండ్ లోని అందమైన కో పాక్ బియా బీచ్ లోకేషన్ లో షూట్ చేసారు. అయితే అక్కడ జెల్లీ ఫిష్ లు ఎక్కువగా ఉంటాయని తెలియడంతో జాన్వీ కపూర్ కాస్త జంకినట్లు తెలుస్తోంది. 'జెల్లీ ఫిష్ లతో జాగ్రత్తగా ఉండండి' అనే హెచ్చరిక బోర్డును చూపిస్తూ.. ఇక్కడే తాను షూటింగ్ లో పాల్గొనడానికి వెళ్తున్నట్లు తెలిపింది. తాను ధరించిన సిల్క్ శారీ తనని కాపాడుతుందని ఆశిస్తున్నాని, బతుకుతాను అనే అనుకుంటున్నానని సరదాగా మాట్లాడింది. ఇదొక మెమొరబుల్ షాట్ అవుతుందని భావిస్తున్నానని చెప్పింది. ముందురోజు ఒక పొడవైన పదునైన రాక్ మీదకు ఎక్కి షూట్ చేశామని, ఈరోజు జెల్లీ ఫిష్ లు ఉన్న ప్రదేశంలో చిత్రీకరించబోతున్నామని జాన్వీ వీడియోలో తెలిపింది. అయితే ఆమె కంటే ముందు సముద్రంలోకి వెళ్లి కెమెరా పొజిషన్ ను సెట్ చేస్తున్న అమ్మాయికి మాత్రం హ్యాట్సాఫ్ చెప్పాల్సిందేనని అంటోంది. సముద్రంలో షూటింగ్ చేస్తుండగా తీసిన వీడియోలు పోస్ట్ చేసింది. జాన్వీ ధైర్యంగా వెళ్లి షూట్ లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటుగా వర్షంలో తడుస్తూ బోట్ లో ప్రయాణిస్తున్న మరో వీడియోని కూడా అమ్మడు పంచుకుంది. ఇకపోతే 'చుట్టమల్లే' సాంగ్ లో ఎన్టీఆర్, జాన్వీ కపూర్ మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. ఇద్దరి డాన్స్ మూవ్స్ తో పాటు విజువల్స్ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. దీనికి రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ బ్యూటిఫుల్ మెలోడీ ట్యూన్ ను కంపోజ్ చేయగా.. రామజోగయ్య శాస్త్రి మంచి సాహిత్యం రాశారు. సింగర్ శిల్పా రావు వాయిస్ ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. 'దేవర' పార్ట్-1లో జాన్వీ నిడివి తక్కువగా ఉందనే దానిపై దర్శకుడు కొరటాల శివ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందిస్తూ.. 'దేవర 2' లో తంగం పాత్ర ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పారు. ఆమె పాత్ర పవర్ ఫుల్ గా కూడా ఉంటుందని, జాన్వీని చూసి ప్రేక్షకులు ఆశ్చర్యపోతారని తెలిపారు.

## నాని తెలివిగా తప్పించుకున్నాడా..?



మనం తీసుకునే కొన్ని మంచి నిర్ణయాలే మన కెరీర్‌ను ఉన్నత స్థానంలో నిలబెడతాయి. అందుకే ఎల్లప్పుడూ సరైన నిర్ణయాలే తీసుకోవాలి.. లేకపోతే కెరీర్ అగాధంలోకి నెట్టివేయబడే పరిస్థితి వస్తుంది. టాలీవుడ్ లో రైట్ డెసిషన్స్ తీసుకుంటూ, కెరీర్ ను జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్న హీరోలలో నేచురల్ స్టార్ నాని ముందు వరుసలో ఉంటాడు. ఒకే ఇమేజ్ ఛత్రంలో ఇరుక్కుపోకుండా ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. సినిమా సినిమాకూ తన మార్కెట్ ను పెంచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో అప్పుడప్పుడు తీసుకునే కొన్ని కఠినమైన నిర్ణయాలు ఆయన డెసిషన్ మేకింగ్ ను తెలియజేస్తాయి. దీనికి ఉదాహరణగా మనం 'వేట్టయన్' 'లాల్ సింగ్ చద్దా' లాంటి సినిమాలను చెప్పుకోవచ్చు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'వేట్టయన్' సినిమా నిన్న విడుదలైంది. 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞాన్ వేల్ తెరకెక్కించి ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్ లాంటి స్టార్ క్యాస్టింగ్ నటించారు. నిజానికి ఈ మూవీలో హీరో నాని నటించాల్సింది. రజనీ, అమితాబ్ లు కథ ఓకే చేసిన తర్వాత కీలకమైన పాత్రల కోసం మేకర్స్ ముందుగా నానీని సంప్రదించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కథను కూడా వినిపించారని, ఫాఫా పోషించిన ఇంఫార్మర్ పాత్ర లేదా నెగిటివ్ షేడ్స్ ఉన్న రానా పాత్ర రెండింట్లో ఒకటి ఆఫర్ చేశారని అనుకున్నారు. కానీ నాని దాన్ని సున్నితంగా తిరస్కరించారట. రజినీకాంత్, అమితాబ్ బచ్చన్ లాంటి లెజండరీ యాక్టర్స్.. నేషనల్ ఫిలిం అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ కాంబోలో రూపొందే సినిమాను రిజెక్ట్ చేయడానికి ఏ నటుడైనా ఆలోచిస్తారు. కానీ నాని మాత్రం అన్నీ అలోచించి తన ఇమేజ్, మార్కెట్ లెక్కలు వేసుకొని 'వేట్టయన్' ప్రాజెక్ట్ ను రిజెక్ట్ చేశారు. నిన్న సినిమా చూసిన ఆడియన్స్ అతను సరైన నిర్ణయమే తీసుకున్నాడని అంటున్నారు. పాన్ ఇండియా మార్కెట్ పరంగా నాని ఈ చిత్రానికి హెల్ప్ అయ్యేవాడే కానీ, నాని కెరీర్ కు మాత్రం ఈ సినిమా ఏమాత్రం హెల్ప్ అయ్యేదికాదని కామెంట్స్ చేస్తున్నారు. వేట్టయన్' సినిమాలో ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి పాత్రలకు మంచి పేరే వస్తోంది. దర్శకుడు ఆ రెండు పాత్రల్లో ఒకదాని కోసం నానీని సంప్రదించారో లేదో అధికారికంగా తెలియదు కానీ, ఆ క్యారెక్టర్స్ నానికి పెద్దగా ఉపయోగపడేవి కాదనే అభిప్రాయాలు ఆడియన్స్ నుంచి వస్తున్నాయి. కాబట్టి నేచురల్ స్టార్ సరైన నిర్ణయమే తీసుకున్నాడని అనుకోవచ్చు. ఇంతకముందు 'లాల్ సింగ్ చద్దా' సినిమా విషయంలోనూ ఇలాంటి నిర్ణయమే తీసుకున్నాడు. అక్కినేని నాగచైతన్య పోషించిన బాల పాత్ర కోసం అమీర్ ఖాన్ ముందుగా నానీనే సంప్రదించారు. కానీ బాలీవుడ్ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారడంతో నాని తెలివిగా తప్పించుకున్నాడని అందరూ అనుకున్నారు. మళ్ళీ ఇప్పుడు మరోసారి నాని డెసిషన్ మేకింగ్ చర్చల్లోకి వచ్చింది. ఇకపోతే 'దసరా', 'హాయ్ నాన్న', 'సరిపోదా శనివారం' సినిమాలతో హ్యాట్రిక్ విజయాలు సాధించారు నాని.

## ఆలియాకు టాలీవుడ్ నుంచి ఎందుకు ఇంత మద్దతు..!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ నటించిన 'జిగ్రా' నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో రూపొందిన ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ మూవీని తెలుగు లోనూ డబ్ చేసి ఇదే రోజు విడుదల చేయడం జరిగింది. హిందీలో లేడీ ఓరియంటెడ్ సినిమాలు కామన్‌గా వస్తూనే ఉంటాయి. కానీ ఈసారి ఆలియా భట్ నటించిన సినిమాను ప్రత్యేకంగా తెలుగు లో డబ్ చేసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. కేవలం తూతు మంత్రంగా డబ్ చేసి విడుదల చేయడం కాకుండా స్వయంగా ఆలియా భట్ తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం కోసం హైదరాబాద్ రావడం జరిగింది. కనుక జిగ్రా సినిమా పై జనాల్లో ఆసక్తి మొదలు అయింది. సినిమాను ప్రమోట్ చేస్తే ముందస్తు బజ్ క్రియేట్ అవ్వడం చాలా కామన్ విషయం. అయితే ఆలియా భట్ నటించిన జిగ్రా సినిమాకు అంతకు మించి అన్నట్లుగా క్రేజ్, బజ్ దక్కింది.




EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in